సీఎఫ్‌గా శాంతారామ్‌కు పూర్తి బాధ్యతలు

సీఎఫ్ శాంతారాం

మంచిర్యాల ఏసీసీ, ఫిబ్రవరి 26: కవ్వాల్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ సర్కిల్, కాళేశ్వరం జోన్ సీఎఫ్ అండ్ ఎఫ్‌డీపీటీగా ఎస్.శాంతారామ్‌కు ప్రమోషన్‌పై పూర్తి బాధ్యతలను అప్పగిస్తున్నట్లు సోమవారం ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి ఉత్తర్వులను జారీ చేశారు. గతేడాది నవంబర్ మొదటి వారంలో ఇన్‌చార్జి సీఎఫ్‌గా బాధ్యతలు స్వీకరించిన శాంతారామ్ ఇక నుంచి పూర్తి బాధ్యతలను మంచిర్యాల జిల్లా కేంద్రంగా నిర్వహించనున్నారు.

2న కంటి వైద్య శిబిరం

భీమారం, ఫిబ్రవరి 26 : మార్చి 2 న భీమారం మండల కేంద్రంలోని జడ్పీ పాఠశాలలో రేకుర్తి కంటి దవాఖాన కరీంనగర్, మంచిర్యాల ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు లయన్స్ క్లబ్ మెంబర్ చేకూర్తి సత్యనారాయణరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

సైనిక్ పాఠశాలలో అడ్మిషన్లకు దరఖాస్తులు

మంచిర్యాల అర్బన్, ఫిబ్రవరి 26 : కరీంనగర్ జిల్లా రుక్మాపూర్‌లో టీఎస్ డబ్ల్యూఆర్ఈఐ సొసైటీ రాష్ట్ర స్థాయిలో నిర్వహిస్తున్న తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల సైనిక పాఠశాల (టీఎస్‌డబ్ల్యూఆర్ఎస్ ఏఐఎస్ఐకేఎస్‌సీహెచ్‌వోవోఎల్, బాయ్స్) లో అడ్మిషన్లకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ రీజినల్ కో ఆర్డినేటర్ కొప్పుల స్వరూపారాణి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మిలిటరీ కోచింగ్‌తో కూడిన ఆరవ తరగతిలో, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం కోర్సులో ప్రవేశాల కోసం ఆసక్తి గల అభ్యర్థులు మార్చి ఒకటవ తేదీలోపు వెబ్ సైట్(https://tswrsplschools.cgg.gov.in/) లింక్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రవేశ పరీక్ష మార్చి 10న ఉంటుందని, ఆరవ తేదీ నుంచి హాల్‌టికెట్లు ఆన్‌లైన్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 97046 22832లో ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు సంప్రదించవచ్చని తెలిపారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-319443-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

సీఎంఆర్‌కు మిగిలింది మూడు రోజులే..

మిల్లుల్లో నిలువ ఉన్న వడ్ల బస్తాలు

మంచిర్యాల అర్బన్, ఫిబ్రవరి 26 : 2022-23 సంవత్సరానికి సంబంధించి మిల్లర్లు పౌర సరఫరాల సంస్థ (సీఎస్‌సీ)కి, ఆహార భద్రత సంస్థ (ఎఫ్‌సీఐ)కి కస్టమ్ మిల్లింగ్ రైస్(సీఎంఆర్) పెట్టేందుకు కేవలం మూడు రోజులు మాత్రమే మిగిలి ఉన్నాయి. కానీ ఇప్పటి వరకు వానా కాలానికి సంబంధించి ఇప్పటి వరకు 86 శాతం, యాసంగి సీజన్‌కు సంబంధించి 31 శాతం సీఎంఆర్ మాత్రమే ఇచ్చారు. గత నెల ఆఖరు కాగా మిల్లర్ల అభ్యర్థన మేరకు ఒక నెల గడువు ఇచ్చారు. అయినా లక్ష్యాన్ని చేరుకోవడంలో మిల్లర్లు చాలా దూరంలో ఉన్నారు. బాయిల్డ్ రైస్ మిల్లర్లు లక్ష్యానికి చేరువలో ఉండగా రా రైస్ మిల్లర్లు ప్రభుత్వానికి బియ్యం ఇవ్వడంలో వెనుకబడి ఉన్నారు.

86 శాతం సీఎంఆర్ పూర్తి..

2022-23 వానా కాలం సీజన్‌లో పౌర సరఫరాల శాఖ జిల్లాలోని 19 బాయిల్డ్, 35 రా రైస్ మిల్లులకు 1,19,177 మెట్రిక్ టన్నుల ధాన్యం అలాట్ చేశారు. ఈ ధాన్యాన్ని మిల్లర్లు మిల్లింగ్ చేసి 80,247 మెట్రిక్ టన్నుల బియ్యం సీఎస్‌సీ, ఎఫ్‌సీఐకి అందజేయాల్సి ఉంటుంది. కానీ ఇప్పటి వరకు 69,334 మెట్రిక్ టన్నులు బియ్యం పెట్టారు. అంటే జిల్లా మొత్తంగా ఇప్పటి వరకు 86 శాతం బియ్యం ప్రభుత్వానికి సీఎంఆర్ కింద పెట్టారు. ఇంకా 10,913 మెట్రిక్ టన్నులు బకాయి ఉన్నారు.

2022-23 ఎండా కాలం సీజన్‌లో పౌర సరఫరాల శాఖ (సివిల్ సప్లై)జిల్లాలోని 19 బాయిల్డ్, ఎనిమిది రా రైస్ మిల్లులకు 92,169 మెట్రిక్ టన్నుల ధాన్యం అలాట్ చేశారు. ఈ ధాన్యాన్ని మిల్లర్లు మిల్లింగ్ చేసి 62,086 మెట్రిక్ టన్నుల బియ్యం సీఎస్‌సీ, ఎఫ్‌సీఐకి అందజేయాల్సి ఉంది. కానీ ఇప్పటి వరకు 19,426 మెట్రిక్ టన్నులు (31 శాతం) పెట్టారు. ఇంకా 42,660 మెట్రిక్ టన్నుల బియ్యం ప్రభుత్వానికి బకాయి ఉన్నారు.

గడువులోపు సీఎంఆర్ ఇవ్వాల్సిందే..

ప్రభుత్వం విధించిన గడువులోపు సీఎంఆర్‌ను ఇవ్వాల్సిందే. ప్రభుత్వం ఇప్పటి వరకు గడువు పెంచుతూనే వచ్చింది. దీనిని మిల్లర్లు సద్వినియోగం చేసుకోవాలి. బాయిల్డ్ మిల్లర్లు లక్ష్యానికి చేరువలో ఉన్నారు. రా రైస్ మిల్లర్లు దూరంలో ఉన్నారు. గడువులోపు ఇవ్వకుంటే ప్రభుత్వ ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటాం. సీఎంఆర్ మీద ప్రభుత్వం సీరియస్‌గా ఉంది.

- గెడం గోపాల్, డీఎం సివిల్ సప్లై కార్పొరేషన్, మంచిర్యాల

ఇష్టపడి చదవితేనే ఉత్తమ ఫలితాలు

మాట్లాడుతున్న తహసీల్దార్ చంద్రశేఖర్

మందమర్రి, ఫిబ్రవరి 26: కష్టపడడంతో పాటు ఇష్టపడి చదివితేనే మంచి ఫలితాలు వస్తాయని తహసీల్దార్ చంద్రశేఖర్ విద్యార్థులకు సూచించారు. మందమర్రి పట్టణంలోని సింగరేణి సీఈఆర్ క్లబ్‌లో సోమవారం పదవ తరగతి విద్యార్థుల వార్షిక పరీక్షలపై నిర్వహించిన అవగాహన, ప్రేరణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పరీక్షలంటే భయం వీడి, క్రమశిక్షణ, పట్టుదలతో చదివి విజయం సాధించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజేశ్వర్, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, సెక్టోరియల్ ఆఫీసర్-1 శ్రీనివాస్, ఎంపీవో బీరయ్య, ఎంఈవో జాడి పోచయ్య, ఎంఎన్‌వో శ్రీనివాస్, పొన్నారం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు దత్తమూర్తి, రిసోర్స్ పర్సన్‌లు సత్యనారాయణ(తెలుగు), రమేశ్(హిందీ), రాజవర్ధన్(ఇంగ్లిష్), జాకీర్(ఫిజికల్ సైన్స్), శ్రీనివాస్(జీవశాస్త్రం), నరేందర్(సాంఘిక శాస్త్రం) తదితరులు పాల్గొని విద్యార్థులకు పలు సూచనలు చేశారు. మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలు, కేజీబీవీ, మోడల్ పాఠశాలలకు చెందిన 242 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

పరీక్షలు చేయించుకోవాలి

మందమర్రి, ఫిబ్రవరి 26: జ్వర లక్షణాలున్న వారందరూ వైద్య పరీక్షలు చేయించుకోవాలని మందమర్రి మండల ప్రభుత్వ వైద్యాధికారి రమేశ్ సూచించారు. మున్సిపాలిటీ పరిధిలోని మారుతీనగర్‌లో సోమవారం వైద్య శిబిరం నిర్వహించారు. కాలనీలో జ్వరంతో బాధపడుతున్న వారికి రక్త పరీక్షలు చేశారు. మధుమేహం, రక్తపోటు ఉన్న వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. వైద్య సిబ్బంది ఆరోగ్య విద్య కార్యక్రమంలో భాగంగా కాలనీలో ఇంటింటికీ తిరిగి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌వో గంగాధర్, ఏఎన్ఎంలు పద్మావతి, రాజేశ్వరి, హెల్త్ అసిస్టెంట్ రమేశ్, ఆశ కార్యకర్తలు, దేవిక, సునీత తదితరులు పాల్గొన్నారు.

కస్తూర్బా విద్యార్థుల ప్రతిభ

మంచిర్యాల అర్బన్, ఫిబ్రవరి 26 : ఆంగ్ల భాష ఉపాధ్యాయుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం హైదరాబాద్ అనురాగ్ యూనివర్సిటీలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి నాటక పోటీల్లో జిల్లా కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయానికి చెందిన విద్యార్థినులు 'సామాజిక మాధ్యమాలు - వాటి దుర్వినియోగంతో కలిగే దుష్ఫలితాలు' అనే అంశంపై ప్రదర్శించిన నాటికకు రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానంలో నిలిచినట్లు డీఈవో యాదయ్య తెలిపారు. కస్తూర్బా గాంధీ విద్యాలయం స్పెషల్ ఆఫీసర్ స్వప్న, గైడ్ టీచర్ సుజాతను ఆంగ్ల భాష ఉపాధ్యాయుల సంఘం తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ చొప్పదండి బాబ్జి, జిల్లా అధ్యక్షుడు జంబోజు సత్తయ్య, ప్రధాన కార్యదర్శి విజయలక్ష్మి అభినందించారు.

కాసిపేటను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం

• బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ • ముత్యంపల్లిలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

కాసిపేట : పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గడ్డం వినోద్

కాసిపేట, ఫిబ్రవరి 26 : కాసిపేట మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ముత్యంపల్లిలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.5 లక్షల వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ప్రారంభించారు. అనంతరం ముత్యంపల్లి క్రీడా మైదానం వద్ద క్రికెట్ టోర్నీ గోవా సూపర్ కింగ్స్ జట్టు జెర్సీలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ భోజన్న, వైస్ ఎంపీపీ పూస్కూరి విక్రంరావు, గిరిజన జేఏసీ జిల్లా అధ్యక్షుడు సపాట్ శంకర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రత్నం ప్రదీప్, ప్రధాన కార్యదర్శి మైదం రమేశ్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు గోలేటి స్వామి, రాపర్తి శ్రీనివాస్, నస్పూరి నర్సింగ్, ఉత్తూరి సత్తయ్య, ఎంపీవో నాగరాజు, పుర్ర కుమారస్వామి, భారతాని సతీశ్, దారవేణి రాజయ్య, మంద వెంకటేశ్, దాగం రాజలింగు, మాజీ సర్పంచ్ సంపత్ నాయక్, మూర్తుజా తదితరులు పాల్గొన్నారు.

కన్నాలలో రోడ్డు పనులు ప్రారంభం

బెల్లంపల్లిరూరల్, ఫిబ్రవరి 26: బెల్లంపల్లి మండలంలోని కన్నాలలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ 5 లక్షల వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను సోమవారం ఎమ్మెల్యే గడ్డం వినోద్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ నాతరి స్వామి, ఎంపీటీసీ ముడిమడుగుల మహేందర్, బెల్లంపల్లి టౌన్ ప్రెసిడెంట్ ముచ్చర్ల మల్లయ్య, తాండూర్ మండల పార్టీ అధ్యక్షుడు ఎండీ ఇసా, కాసిపేట మండల అధ్యక్షుడు రత్నం ప్రదీప్, బెల్లంపల్లి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బావండ్లపల్లి భరత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


కల్యాణలక్ష్మి చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే వినోద్

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

బెల్లంపల్లి, ఫిబ్రవరి 26 : పట్టణంలోని తహసీల్ కార్యాలయంలో సోమవారం కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఎమ్మెల్యే గడ్డం వినోద్ పంపిణీ చేశారు. బెల్లంపల్లి, నెన్నెల, కాసిపేట మండలాలకు చెందిన 233 మంది లబ్ధిదారులకు రూ. 2.33 కోట్లు విలువ చేసే చెక్కులను అందజేశారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో హరికృష్ణ, తహసీల్దార్ మారుతి ప్రసాద్, మున్సిపల్ చైర్మన్ జక్కుల శ్వేత, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

కన్నెపల్లి మండలంలో..

కన్నెపల్లి, ఫిబ్రవరి 26 : కన్నెపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో సోమవారం కల్యాణలక్ష్మి చెక్కులను బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ చేతుల మీదుగా లబ్ధిదారులకు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సృజన, కన్నెపల్లి ఎంపీటీసీ నెండుగూరి భారతి, భీమిని జడ్పీటీసీ పోతురాజుల గంగక్క, వైస్ ఎంపీపీ రాకేశ్ శర్మ, తహసీల్దార్ శ్రావణ్‌కుమార్, డీటీ గోవర్ధన్, ఆర్ఐ కిషన్‌రావు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గాదం లక్ష్మీనారాయణ, నాయకులు మాధవరపు నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన

బెల్లంపల్లి రూరల్ : పూజలు చేస్తున్న భక్తులు

బెల్లంపల్లిరూరల్, ఫిబ్రవరి 26: బెల్లంపల్లి మండలంలోని చంద్రవెళ్లి గ్రామంలో సోమవారం విగ్రహదాత నరినేని రాజేశ్ దంపతులు, మాజీ సర్పంచ్ కొమ్మెర లక్ష్మణ్ దంపతుల ఆధ్వర్యంలో అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన చేశారు. సోమేశ్వర ఆలయ కమిటీ సభ్యుల సమక్షంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నర్సింగాపూర్‌లో..

హాజీపూర్, ఫిబ్రవరి 26 : మండలంలోని నర్సింగాపూర్‌లో హనుమాన్‌నగర్‌లో శ్రీ అభయాంజనేయ స్వామి సోమవారం ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని నిర్వహించారు. అభయాంజనేయ స్వామి, గణపతి, శివ పార్వతీ, నందీశ్వర, నవగ్రహాలకు ప్రత్యేక పూజలతో పాటు హోమం నిర్వహించారు. విగ్రహ ప్రతిష్ఠాపనకు డీసీసీ అధ్యక్షులు కొక్కిరాల సురేఖ, బీజేపీ జిల్లా అధ్యక్షుడు వెరబెల్లి రఘునందన్ రావు, మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావుతో పాటు నర్సింగాపూర్ గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

హాజీపూర్ : ప్రతిష్ఠాపన చేసిన విగ్రహాలు

అగ్గిమల్లన్నకు పూజలు

అగ్నిగుండంలో నడుస్తున్న భక్తులు

కలమడుగు అగ్గిమల్లన్న ఆలయం ఎదుట పట్నాలు వేస్తున్న ఒగ్గు కళాకారులు

జన్నారం, ఫిబ్రవరి 26 : మండలంలోని కలమడుగు గ్రామంలోని శ్రీనరనారాయణస్వామి ఆలయ వార్షికోత్సవం సందర్భంగా అగ్గిమల్లన్న ఆలయంలో భక్తులు బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. ఒగ్గు కళాకారులతో పట్నాలు వేయించారు. అనంతరం ఆలయం ఎదుట అగ్నిగుండంలో నడిచి మొక్కులు చెల్లించారు.

అడవిపంది దాడిలో ఒకరికి తీవ్రగాయాలు

బెల్లంపల్లిరూరల్, ఫిబ్రవరి 26: పాతబెల్లంపల్లి, ఆకెనపల్లి శివారులో సోమవారం ఒన్నాల రాజయ్య మామిడి తోటలో కూలీ పనికి పోయిన పోషంపై అడవి పంది దాడి చేసింది. తీవ్రంగా గాయపడిన పోషంను 108 అంబులెన్స్‌లో చికిత్స కోసం బెల్లంపల్లి ప్రభుత్వ దవాఖానకు తరలించారు. పోషంను మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కార్యాకారి రాంచందర్, టీపీసీసీ రాష్ట్ర ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ నాతరి స్వామి, కాంగ్రెస్ నాయకులు దుర్గం గోపాల్, ముత్తె భూమయ్య, జాడి మహేశ్, ఆగిడి అశోక్, బాలుయాదవ్, మల్లాగౌడ్, కటికల మల్లిక, ఉయ్యాల లింగయ్య, కొమ్ము రాజయ్య, సమ్మిరెడ్డి పరామర్శించారు.

సైబర్ నేరాలపై పోలీసుల అవగాహన

బెల్లంపల్లిరూరల్, ఫిబ్రవరి 26: బెల్లంపల్లి పట్టణంలోని శాంతి ఖని సుభాష్‌నగర్ ప్రాంతంలో సోమవారం బెల్లంపల్లి రూరల్ సీఐ అష్జలొద్దీన్ ఆధ్వర్యంలో టూటౌన్ పోలీసులు సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. సీఐ అష్జలుద్దీన్ మాట్లాడారు. పోలీసులు ప్రజల రక్షణ కోసమే పని చేస్తున్నారని గుర్తుంచుకోవాలని సూచించారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని కోరారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉంటూ అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి టూటౌన్ ఎస్ఐ రమేశ్, తాళ్లగురిజాల ఎస్ఐ నరేశ్ పోలీసు సిబ్బంది, బస్తీ ప్రజలు పాల్గొన్నారు.

భూ ఆక్రమణను అడ్డుకోవాలి

• ప్రజావాణిలో గిరిజనుల వినతి

చెన్నూర్ టౌన్ : ప్రజావాణిలో వినతి పత్రం అందిస్తున్న గిరిజనులు

చెన్నూర్ టౌన్, ఫిబ్రవరి 26 : చెన్నూర్ మండలం ఎల్లక్కపేట శివారులోని సర్వే నంబర్ 108లో స్థానిక లంబాడీలకు చెందిన కోట్ల రూపాయల విలువ చేసే వ్యవసాయ భూమిని కొందరు బడానేతలు ఆక్రమించారని, ఆ భూమిని తమకు అప్పగించాలని లంబాడీపల్లికి చెందిన ప్రవీణ్ కుమార్ నాయక్ ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదు చేశారు. గిరిజనులకు వారసత్వంగా చెందిన 1.37 ఎకరాలను ఆక్రమించారని, కబ్జాకు గురైన భూమిని వెంటనే తిరిగి తమకు అప్పగించాలని కోరారు. తహసీల్దార్, మున్సిపల్ కమిషనర్లు స్పందించి అక్కడ నిర్మించిన అక్రమ కట్టడాలను కూల్చివేయాలని వినతిపత్రంలో కోరారు.

బాలింత మృతిపై విచారణ చేపట్టాలి

చెన్నూర్‌లోని ఓ ప్రైవేట్ దవాఖానలో వైద్యం వికటించి ఇటీవల మహారాష్ట్రలోని సిరోంచ తాలూకా కారస్‌పల్లికి చెందిన బాలింత రాపల్లి మంగ మృతి చెందిన ఘటనపై జిల్లా స్థాయి అధికారులు విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ విద్యావంతుల వేదిక చెన్నూర్ వైస్ కన్వీనర్, సామాజిక కార్యకర్త పీ.శ్రీనివాస్ కోరారు. పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఎంపీడీవో మోహన్‌కు ఆయన వినతి పత్రం అందించారు. ప్రజావాణి కార్యక్రమంలో 3 అర్జీలు వచ్చాయని ఎంపీడీవో ఎం.మోహన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో ఈ మల్లికార్జున్, ఐకేపీ ఏపీఎం బీ ప్రమీల, ఉపాధిహామీ ఏపీవో జీ.గంగాభవాని, ఎంఈవో కే.రాధాకృష్ణమూర్తి, పీఆర్ ఏఈ శివకుమార్, నీటి పారుదల శాఖ ఏఈ జే.చేతన్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈఈ ఏ.సరిత, మండల వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయంలో..

చెన్నూర్, ఫిబ్రవరి 26: చెన్నూర్ మున్సిపాలిటీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గంగాధర్, ఏఈ సాయికిరణ్ ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సమస్యలను పరిష్కరించాలని 3 అర్జీలు అందినట్లు అధికారులు తెలిపారు.

తాండూర్‌లో..

తాండూర్, ఫిబ్రవరి 26 : స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం ఎంపీడీవో పీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రజావాణి నిర్వహించారు. ఈ సందర్భంగా తాండూర్ గ్రామపంచాయతీ తీర్మానాలు తీసుకొని నిధులు డ్రా చేసుకున్నారని, వార్డు సభ్యుల సంతకాలు ఫోర్జరీ చేసి గ్రామపంచాయతీని తప్పుదోవ పట్టిస్తున్నారని వార్డు సభ్యుడు కేశెట్టి తిరుపతి, పలువురు సభ్యులు, ప్రజలు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. వివిధ గ్రామాల ప్రజలు అర్జీలు ఇచ్చారు. ప్రజావాణి కార్యక్రమానికి క్రమం తప్పకుండా అన్ని శాఖల అధికారులు హాజరుకావాలని కోరారు. అధికారులు హాజరయ్యారు.

వేమనపల్లి మండలంలో..

వేమనపల్లి, ఫిబ్రవరి 26 : వేమనపల్లి మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సోమవారం ఎంపీవో బాపురావు ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఒక్క దరఖాస్తు కూడా రాలేదని ఎంపీవో తెలిపారు. తహసీల్దార్ రమేశ్, ఏపీఎం ఉమారాణి, వర్క్ ఇన్‌స్పెక్టర్ రాజలింగు, ఈసీ మధు, వెటర్నరీ వైద్యురాలు అరుణ మాత్రమే హాజరయ్యారు.

స్పందన లేని ప్రజావాణి..

భీమారం, ఫిబ్రవరి 26 : మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో ప్రతి సోమవారం ఏర్పాటు చేస్తున్న ప్రజావాణికి స్పందన కరువైంది. ప్రజల నుంచి ఎలాంటి ఫిర్యాదులు అందలేదు.

తాండూర్ : అర్జీలు స్వీకరిస్తున్న అధికారులు

నేటి నుంచి ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు

పోస్టర్లను విడుదల చేస్తున్న కలెక్టర్ బదావత్ సంతోష్

నస్పూర్, ఫిబ్రవరి 26 : రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఈ నెల 26 నుంచి మార్చి 1వ తేదీ వరకు ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ బదావత్ సంతోష్ పేర్కొన్నారు. సోమవారం నస్పూర్‌లోని కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ సబావత్ మోతీలాల్, బెల్లంపల్లి ఆర్డీవో హరికృష్ణ, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్, తిరుపతి, డీఆర్డీవో కిషన్‌తో కలిసి పోస్టర్లను విడుదల చేశారు. వారోత్సవాలను జిల్లాలో ఘనంగా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. వారోత్సవాల్లో భాగంగా ఈ నెల 27న ఉదయం 7.30 గంటలకు జిల్లా కేంద్రంలోని ఐబీ చౌరస్తా నుంచి బెల్లంపల్లి చౌరస్తా వరకు చేపట్టనున్న 2కే రన్‌లో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

సంత్ సేవాలాల్ జయంత్యుత్సవాలను ఘనంగా నిర్వహించాలి

నస్పూర్, ఫిబ్రవరి 26 : జిల్లా కేంద్రంలోని శ్రీనివాస గార్డెన్స్ సమీపంలో ఈ నెల 27న ఉదయం 11:30 గంటలకు సంత్ సేవాలాల్ మహారాజ్ 285వ జయంత్యుత్సవాలను జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు కలెక్టర్ బదావత్ సంతోష్ సోమవారం తెలిపారు. జిల్లాలోని లంబాడీ (ఎస్‌టీ) కమ్యూనిటీ అధికారులు, ఉద్యోగులు వేడుకలకు హాజరయ్యేందుకు ప్రత్యేక అనుమతి మంజూరు చేసినట్లు తెలిపారు.

'ఓరియంట్'లో ఎన్నికలు నిర్వహించాలి

మాట్లాడుతున్న యూనియన్ నాయకులు

కాసిపేట, ఫిబ్రవరి 26 : కాసిపేట మండలంలోని ఓరియంట్ సిమెంట్ కంపెనీ గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలని లోకల్ ఓరియంట్ సిమెంట్ ఎంప్లాయ్‌మెంట్ వర్కర్స్ యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని దేవాపూర్ ఓరియంట్ కంపెనీ గేట్ ముందు సమావేశం నిర్వహించి నాయకులు మాట్లాడారు. ఓరియంట్ గుర్తింపు సంఘం ఎన్నికలు రెండేళ్లకోసారి నిర్వహించాలని, కాని ఐదేళ్లవుతున్నా ఇంకా నిర్వహించలేదన్నారు. ఈ కార్యక్రమంలో లోకల్ ఓరియంట్ సిమెంట్ ఎంప్లాయిమెంట్ వర్కర్స్ యూనియన్ నాయకులు సోయం సూరు, ఆడె జంగు, రొడ్డ కిష్టయ్య, మడావి ధర్మారావు, సిడం రాజు, ఆత్రం జంగు, రొడ్డ రవీందర్, రాము, కనక గోవర్ధన్, శ్రావణ్, భీంరావు, శ్రీనివాస్, ఈశ్వర్, సురేశ్, మారుతి, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

ఆత్మీయ చారిటబుల్ ట్రస్ట్ సాయం


కొమురయ్య కుటుంబానికి సాయం అందిస్తున్న ట్రస్ట్ సభ్యులు

రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 26: రామకృష్ణాపూర్ పట్టణంలోని పోచమ్మ బస్తీలో గుడిసె కొమురయ్యకు చెందిన ఇల్లు ఇటీవల షార్ట్ సర్క్యూట్ ప్రమాదంలో దగ్ధమైంది. విషయం తెలుసుకున్న ఆత్మీయ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.10 వేలను ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో ట్రస్